# కర్నూలు | నంద్యాల
# వార్త

25 ఆగస్టు , 2023 శుక్రవారం పేజీలు 4


## శ్రీశైలదేవస్థానంకు ఐ.ఎస్.ఓ ధృవీకరణ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానానికి పలు ఏడు విబాగాలలో ఐ.ఎస్.ఓ ధృవికరణలు లబించాయి.కాగా గురువారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖమంత్రి కోట్టు సత్యనారాయణ, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.లవన్నలకు సంయుక్తంగా హెచ్.వై. ఎం.ధృవీకరణ సంస్థ ప్రతినిధుల బృందం దేవస్థాన అయా కార్యకలాపాలను క్షణంగా పరిశీలించి ఈ ధృవికరణలను అందిచడం జరిగింది.గతంలో జారీ చేయబడిన ధృవీక రణల కాలపరిమితి ముగిసిన కారణంగా తిరిగి ఈ ధృవీకరణలను అందజేయడం జరిగింది. ఐ.ఎస్.ఓ-9001: క్వాలిటి మేనేజ్‌మెంట్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-14001: ఎన్విరాల్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-45001 ఆకుపేషనల్ హెల్త్ ఆండ్ సేఫ్టి మెజర్స్,ఐ.ఎస్.ఓ -22000: ఫుడ్‌సేఫ్టి మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, ఐ.ఎస్.ఓ-27001:ఇన్ఫర్మేషన్ సెక్యూరిటి మేనేజ్‌మెంట్ ధృవీరణ,ఐ.ఎస్.ఓ -50001: ఎనర్జి మేనేజ్‌మెంట్ సిస్టమ్ ధృవీకరణ, ధృవికరణు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖమంత్రి కొట్టు సత్య నారాయణ మాట్లడుతూ శ్రీశైలదేవస్థానానికి ఐ.ఎస్.ఓ ధృవికరణ లబించడం ఎంతో ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ అర్చక ట్రైనింగ్ డైరక్టర్ వేదాంతం రాజగోపాల్ చక్రవర్తి,వసతి విబాగం ఏఈఓ హరిదాసు తదితరులు పాల్గొన్నారు.



## ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి

- సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు కెపాసిటి 0.12 టిఎంసీలు
- పూర్తిగా నింపితే నెలరోజులకు సరిపోతాయి

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 24, ప్రభాతవార్తః**
కర్నూలు నగరానికి నీటి ఎద్దడి ముంచుకోస్తుందని టిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ప్రభుత ్వంలో అనుమతులు తెచ్చి నిధులు మంజూరు చేసిన గుండ్రేవుల, వేదావతి మరియు ఎల్ఐసి ప్రాజెక్టు నిర్మాణాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో నేటి రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఈవిష యంపై వైసీపీ నేతలు, మంత్రులు కనీస అవగాహన లేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. నేటి నాయకులకు ఎక్కడ ప్రాజెక్టులు ఎక్కడ ఉన్నాయో తెలియదు కానీ వాటిపై వచ్చే ఇసుక ఆదాయంపై శ్రద్ధ ఉందన్నారు. తాగునీరు తెపి ్పంచ డానికి ప్రయత్నించకపోగా వీటికి బదులు రాష్ట్ర సరిహద్దుల నుంచి మద్యం ఎలా సరఫరా చేయాలో అని మక్కువ ఎక్కువ ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యతగా ఇచ్చి త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. కోట్ల కుటుంబం ఎప్పుడు పదవులపై కాక ప్రజాసంక్షేమా నికి ప్రాధాన్యం ఇస్తు ్తందని మరోమారు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పార్టీ ఇంచార్జీ వైకుంఠం ప్రభాకర్ చౌదరి, కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అద్యక్షులు బిటి నాయుడు, కోడుమూరు టిడిపి పార్టీ ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్, రాష్ట్రపార్టీ కార్యదర్శి పి జి నరసింహులు యాదవ్, రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు జె తిరుపాల్‌బాబు, పార్లమెంటు అనుబంధ కమిటీ అధ్యక్షులు యస్ అబ్బాస్, (యువత) సత్రం రామకృష్ణుడు, డి జేమ్స్, హనుమంతరావు చౌదరి, రామాంజనేయులు, గున్నామార్క్, చిన్నమారెన్న తదితరులు పాల్గొన్నారు.



## అటవీశాఖ భూములను..
# కాపాడుకోవడంలో అధికారులు విఫలం..!?

: సిబ్బంది కొరత ఉండడంతోనే ఆక్రమణలు
: వన్యప్రానుల సంరక్షణ ప్రశ్నార్థకం..
: అటవీశాఖలో ఉన్న ఖాళీలను త్వరగా భర్తీచేయాలంటూ నిరుద్యోగులు






**రాష్ట్రంలో అటవీశాఖ భూములను కాపాడుకోవడంలో అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు. ఒక వైపు పర్యావరణం మరోవైపు వన్యప్రాణి విభాగం అంటూ అటవీశాఖ అధికారులు నిర్వహిస్తున్న విధులపై పర్యటక వన్యప్రాణి ప్రేమికులు పలు విమర్శలు చేస్తున్నారు. సిబ్బంది కొరత ఉండడంతో జోరుగా అటవీశాఖ భూములు, చెక్‌పోస్టుల విలువైన స్థలాలను భారీ అక్రమణలు జరుగుతున్నా అధికార యంత్రాంగం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట వ్యాప్తంగా అటవీశాఖ భూములకు రక్షణ కరవైందని చెప్పవచ్చు. నల్లమల పెద్ద పులుల అభయారణ్యం పరిధిలో అటవీశాఖ భూములు గ్రామీణ ప్రాంత పరిధిలో ఉండడంతో ఇష్టారాజ్యంగా భూములను ఎద్దేచ్ఛగా కబ్జా కొనసాగిస్తున్నారు.**

**ఆత్మకూరు ఆగష్టు24,ప్రభాతవార్త:**
ప్రస్తుతం మార్కెట్ రంగంలో భూమి విలువ అధికంగా పెరగ డంతో ఏకంగా అటవీశాఖ భూములను ఆక్రమణలు చేసే స్థాయికి ఎదగారని చెప్పవచ్చు. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో పలు రేంజ్‌లలో వేల ఎకరాల భూములు అటవీ శాక అధికారులు స్వాదీనం చేసుకోలేక ఆక్రమణ దారులకే వదిలి వేయడం గమనార్హం. అటవీశాఖలో ఖాలీలను పూర్తి చేయండి.. అటవీశాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 5,269మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అందు లో ఎఫ్ఆర్ఓలు, ఎఫ ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, ఏబిఓలు సిబ్బంది కొరత అధికంగా ఉండడంతో సరైన విధులు నిర్వహించలేక పోతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అటవీశాఖలో 2,571 మంది పారెస్టు అధికారులు విధు లకు హాజరవుతున్నట్లు అటవీశాఖ గణంకాలు తెలుపుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అటవీశాఖలో 2,698 పోస్టులు ఖాలీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం 51శాతం అటవీశాఖలో ఖాలీలు ఉండడంతో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పవచ్చు. విలువైన అటవీశాఖ భూములలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దోపిడిని నియంత్రించాల్సిన విజులెన్సు అధికారులు, స్క్వాడ్ అధికారులు కనుమరుగైయారని చెప్పవచ్చు. ఈ విషయంపై నాగులూటి రేంజ్ అధికారి దొరస్వామిని గురువారం ప్రభాత వార్త వివరణ కోరగా... ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజ్‌లో వెంకటాపురం బీట్ పరిధిలో అటవీశాఖ భూమి ఒక రైతు అక్రమణకు గురి చేసి అడవిలో అధికారుల అనుమతులు లేకుండా పొలం చట్టు కంచ వేసుకున్న ప్రయత్నానికి కొనసాగించాడు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు అనుమతులు లేకుం డా ఎలా అడవిలోకి ప్రవేశిస్తావు సిమెంట్ దిమ్మెలు వేయమని ఎవరు చెప్పారు. అంటూ ఈ కంచెను అడ్డుకోవడం జరిగిందని తెలియజేశారు. అటవీశాఖ అధికా రుల అనుమతులు లేకుండా అట వీ స్థలాలను కబ్జా చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకోక తప్పదని ఘాటుగా హెచ్చరించారు.



## టిడిపి మేనిఫెస్టోతో అన్నివర్గాలకు మేలు - టీజి

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 24, ప్రభాతవార్తః**
కర్నూలునగరంలో ఉన్న నీలి షికారిల సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టిజి భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డు బుధవారపేటలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి పర్యటించారు. ప్రజలకు తెదేపా మొదటి విడత మేనిఫెస్టోను వివరించారు. కెసికెనాల్ దగ్గర రోడ్డు విస్తరణ పేరుతో ప్రత్యామ్నాం చూపించకుండా ఇళ్లు కూల్చివేయడం మంచిదికాదన్నారు. తమ తండ్రి టిజి వెంకటేష్, అదికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. యువతతో పాటు అందరికి మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. కర్నూలులోతనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అన్నివిధాల అండగా ఉంటానని తెలిపారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, విఠల్‌శెట్టి, పురుషోత్తం, మధు, శేఖర్, శివ, భాస్కర్, ఎల్లయ్య, సంజయ్, రేష్మ, రవి తదితరులు పాల్గొన్నారు.





## సౌభాగ్య వర ప్రదాయిని..
# వరలక్ష్మి..!

- విశేష పూజలందుకోనున్న సకల వరాల మహాలక్ష్మి..
- ప్రత్యేక వ్రతాలకు ఆలయాలు సిద్ధం..
- భక్తి శ్రద్దలతో నిర్వహించేందుకు మహిళలు ఏర్పాట్లు..
- నేడు వరలక్ష్మి వ్రతం..

2లో

*మహాలక్ష్మి నమస్తుభ్యం..నమస్తుభ్యం మహేశ్వరీ..*
*హరిప్రియే నమస్తుభ్యం దయానిధే..*
*జయ పద్మ విశాలాక్షి జయత్వం శ్రీపతిప్రియే..*
*జయ మాతర్మహలక్ష్మి సంసారార్ణవ తారిణీ..*

వరాలిచ్చే, ఐశ్వర్య ప్రదాయిని వరలక్ష్మి వ్రతానికి, వ్రత పూజలకు మహిళలు సిద్ధమయ్యారు..భక్తిశ్రద్దలతో ఆచరించే వ్రత నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.. పూజాసామాగ్రి, పూలు, పండ్లు, ఇతర వస్తువుల కొనుగోలు చేసారు..ముఖ్యంగా అధిక శ్రావణ మాసం కారణంగా ఈ వరలక్ష్మి వ్రతం నెల రోజుల పాటు ఆలస్యంగా వచ్చింది.. దీంతో ప్రత్యేక వ్రతాలకు జిల్లాలోని అమ్మవారి ఆలయాలు కూడా సిద్ధమయ్యాయి.. వ్రతాన్ని నియమ నిష్టలతో ఆచరిస్తే సకల సంపదలతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కూడా కలుగుతుందని పురోహితులు చెబుతున్నారు"..

*కోసిగి, ప్రభాతవార్త :*



## జిల్లా కలెక్టరు గారు.. గన్ లైసెన్స్ ఇచ్చింది విలేఖరులపై గురిపెట్టడానికా?

- అటవీభూముల స్వాధీనంపై రీసర్వే జరిపి...నిందితులపై చర్యలు తీసుకోవాలి...
- మూడవ రోజు జర్నలిస్టుల రిలేనిరాహారదీక్షకు స్పందన అమోఘం

2లో






**నంద్యాల, ఆగష్టు 24, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లాలో మహానంది మండలం ప్రభాతవార్త వార్త విలేఖరి మధు, రాజ్ టివి విలేఖరి మధుపై జరిగిన దాడులకు నిరసనగా ఏపీజేడబ్ల్యు అధ్వర్యంలో మూడవ రోజు రిలేనిరాహారదీక్షలు కలెక్టరు కార్యాలయం ఎదురుగా నిర్వహించారు. దీనికి పట్టణంలోని పలువురు సంఘీభావం తెలపడం విశేషం. ఏపీజేడబు ్ల్య గౌరవ సలహాదారు జనార్ధన్‌రెడ్డి, ఏపీజేడబ్ల్యు జిల్లా నాయకులు మధుబాబు, చలంబాబు, కనకరాజుతో పాటు

## రెండు నెలలుగా తాగునీటి సమస్యకు కారకులు ఎవరు..?

- చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్ల ఆందోళన
- వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



2లో

**ఆదోని, ఆగస్టు 24, ప్రభాతవార్త**
పట్టణంలోని అనేక ప్రాంతాల్లో గత రెండు నెలలుగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని అసలు ఈ సమస్య ఎందుకు వచ్చిందని చైర్‌పర్సన్ బోయ శాంతితో పాటు కౌన్సిలర్లు ఫయాజ్, ఇంతియాజ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. పట్టణంలోని 39వ వార్డులో గత రెండేళ్లుగా తాగునీరు సక్రమంగా రావడంలేదని పక్కన వార్డుకు వస్తున్నా తన వార్డులో ఎందుకు రావడం లేదని ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదని కౌన్సిలర్ ఫయాజ్ అధికారులను ప్రశ్నించారు. 34వ వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్ సైతం తన వార్డులో తాగునీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని దీంతో ప్రజలు తమను నిలదీస్తున్నారని వాపోయారు. తాగునీటి సరఫరా సిబ్బందిని విచారిస్తే విద్యుత్ కోత వల్ల సమస్య ఉందని చెబుతున్నారని అసలు జనరేటర్లు ఎందుకు వినియోగించడం లేదని ప్రతి సమావేశంలో జనరేటర్ల నిర్వహణ డీజిల్ కొనుగోలుకు లక్షలు ఖర్చు చేస్తున్నారని కౌన్సిలర్ ఫయాజ్ ఆరోపించారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ వద్ద ఉన్న జనరేటర్‌ను మూడేళ్లయినా రిపేరు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. దీనికి ఎంఈ నాగభూషణం సమాధానం ఇస్తూ విద్యుత్ కోత వల్లనే వారంరోజుల పాటు ఈ సమస్య వచ్చిందని ప్రస్తుతం సమస్య లేదని తెలిపారు. కొత్తగా జనరేటర్లను కొనుగోలు చేస్తామని పాత జనరేటర్ మరమత్తు చేస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని అందువల్లే మరమత్తు చేయించలేదని కమీషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. దీనికి చైర్‌పర్సన్ సైతం మాట్లాడుతూ తన వార్డులో ఇదే సమస్య ఉందని అన్ని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పట్టణంలోని పాతపవర్ బ్రిడ్జి సైడ్‌వాల్స్ కూలిపోయి అలాగే పడ్డాయని వాటిని తొలగించే అధికారులు లేరని కౌన్సిలర్ నాగరత్నమ్మ తెలిపారు. అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నా అదికనబడడం లేదని ఇలా రోడ్డుపైనే ఉంటే ఎలా అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పాత ఓల్డ్‌బ్రిడ్జి నిర్వహణ ఆర్అండ్‌బి అధికారులు చేస్తున్నారని ఇక్కడ తమకు ఏమీ చేసే అవకాశం లేదని ఎంఈ తెలిపారు. పాత బ్రిడ్జి సైడ్ వాల్స్ తొలగించి ఐరన్‌గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. వెంకన్నబావి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని అందులో పిల్లలు పడి మృతిచెందే అవకాశం ఉందని అందువల్ల వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ కోరారు. ఈ నెల 23న పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన మెప్మా బజార్‌కు కౌన్సిలర్లు,చివరకు చైర్‌పర్సన్,వైస్ చైర్మన్,కమీషనర్‌ను ఎందుకు పిలవలేదని మెప్మా అధికారి సెమినాను కౌన్సిలర్లు,చైర్‌పర్సన్ బోయ శాంత,వైస్ చైర్మన్ నరసింహులు నిలదీశారు. అలాగే వార్డులో పొదుపు గ్రూపుల సమావేశం జరుగుతున్నా ఆర్పీలు పిలవడం లేదని ఆర్పీలు అక్రమాలకు పాల్పడుతున్నారని జ్యోతిగ్రూపు ఆర్పీలో లక్షలు స్వాహా చేశారని సభ్యులు ఆరోపించారు. దీనికి



## కాల్..నాగులు..!

- చాపకింద నీరులా సాగుతున్న వడ్డీ వ్యాపారం
- సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు
- ఛిద్రమౌతున్న చిరు వ్యాపారుల బతుకులు
- ఎమ్మిగనూరులో మళ్లీ జడలు విప్పుతున్న వడ్డీ వ్యాపారం
- పోలీసు అధికారులే స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న భాదితులు

**గత కొన్ని నెలల అనంతరం కరోనా కాస్త కుదుట పడింది.. ఇప్పుడిప్పుడే చిన్నా చితక వ్యాపారులు రోడ్ల మీదకు వచ్చారు. కానీ చేతిలో చిల్లిగవ్వ లేదు..! వ్యాపారం చేయాలంటే నాలుగు రూపాయలు చేతిలో ఉండాలి. ఆ నాలుగు రూపాయలు ఇవ్వగలిగింది ఎవరు..? ఇంకెవ్వరు వడ్డీ వ్యాపారులే..! దీనినే అదునుగా చూసుకొని వడ్డీ వ్యాపారం మళ్లీ జడలు విప్పుతోంది. పేద, సామాన్య, చిరు వ్యాపారుల కష్టార్జితాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. వడ్డీ పేరుతో దోపిడే ధ్యేయంగా అక్రమ వ్యాపారాన్ని విస్తరింపజేస్తు న్నారు. వడ్డీ వ్యాపారంలో రూ.5 నుంచి రూ.10ల వడ్డీ వసూలు చేస్తున్నట్లు సమాచారం. చిరు వ్యాపారులకు ఉదయం రూ. 800 ఇచ్చి సాయంత్రానికల్లా రూ.1000 వసూలు చేస్తుండటంతో చిరు వ్యాపారులు నిలువు దోపిడికి గురవుతున్నారు. కష్టాలు చిరు వ్యాపారులకు..లాభాలు వడ్డీ వ్యాపారులకు అన్నట్లుగా మారింది.**

**ఎమ్మిగనూరు ఆగష్టు 24 ప్రభాతవార్తః**
వడ్డీ వ్యాపారుల వలలో చిక్కి సామాన్య ప్రజలు ఆస్తులు పొగొట్టు కొని రోడ్డున పడుతున్నారు. కొంత మంది వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి. లక్ష రూపాయలు అప్పు తీసుకుంటే ఆరు నెలలు దాటితే రెట్టింపు వడ్డీతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చిరు వ్యాపారులు అప్పు కోసం వడ్డీ వ్యాపారుల దగ్గ రకు చెల్లి వారు ఆడిగిన ప్రామిసరి నోట్, చెక్కులు, ఆస్తీ పత్రాలను తాకట్టు పెడితే తప్ప అప్పు ఇవ్వడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారులు చిరు వ్యాపారుల అవసరాలను టార్గెట్ చేసుకొని నూటికి రూ.5 నుంచి రూ.10 వసూలు చేస్తున్నట్లు సమా చారం. సామాన్య ప్రజల కష్టార్జితం ఆధిక వడ్డీలకు ఆవిరవు తుంది. ఎమ్మిగనూరు పట్టణంలో తోపుడు బండ్ల నుండి బడా వ్యాపారుల వరకు రెక్కాడితే కానీ డోక్కాడని రోజు వారి కూలీలు వడ్డీ వ్యాపారుల రాక్షసకోరలకు బలవుతు న్నారు. సంపాదన అంతంత మాత్రమే ఉన్న బడుగు జీవులు పోదుపు చేయలేని పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో చిరు వ్యాపారులు రోజు వారి కూలీలు ఈ వడ్డీ వ్యాపారస్థ లను డబ్బు కోసం వచ్చే వారిని ముందుగా మాటల్లో దింపి యోగా, క్షేమాలను ఆరాతీసి తాము మంచి వారమన్నట్లు నటించి వారి సమస్యను, అవసరాన్ని బట్టి రోజు వారి, వారపు, నెల వడ్డీలాగ వసూలు చేస్తున్నారు. రూ.10 వేలు కంటే ఎక్కువ డబ్బులు కావల్సిన వ్యాపారస్థులు ఏదేని వస్తువులు, తనాఖా, పూచికత్తును కోరుతారు. ఇలా అప్పు కట్టలేని పరిస్థితిలో చిరు వ్యాపారులు తాకట్లు పెట్టిన ఆస్తీని వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం. ఆస్తీ పత్రాలు లేకుండా చెక్‌లు, ప్రామిసరి నోట్‌లు వ్రాసి ఇచ్చిన వారికి కోర్టు ద్వారా కేసులు పెట్టి చిరు వ్యాపారులకు చుక్కలు చూపిస్తు న్నారని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మానసిక ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది

2లో

## ఆదర్శవంతంగా నగర ప్రగతి : నగర మేయర్,ఎమ్మెల్యే

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 24, ప్రభాతవార్తః**
నగరంలో చేపట్టిన పలు ప్రగతి పనులు ఇతర నగరాలు ఆదర్శవంతంగా తీసుకుంటున్నామని నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం 48వ వార్డులో రూ.1.46 కోట్లతో సిసి రోడ్డు విస్తరణ పనులకు మేయర్, ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈసందర ్బంగా మేయర్ మాట్లాడుతూ నగర నలుమూలల అభివృద్ధి పనులు జరుగు తున్నాయని రాజకీయాలకు అతీతంగావార్డులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. మహానగరాలకే పరిమితమైన పలు అకర్శ నీయమైన పనులు నగరంలో చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నగరం ఎన్నడు లేనంత అభివృద్ధి చెందిందన్నారు. కార్పొరేటర్లు, వాలంటీర్ల, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుందటే ప్రజల్లో మంచి స్పందన వస్తుంద న్నారు. కార్పొరేటర్లు మల్లికా బేగం, విక్రమసింహారెడ్డి, కో-అప్షన్‌మెంబర్ నయిం పాషా, ఎస్ఈ డి వేణుగోపాల్, ఎంఈ షాకిర్, డిఈఈ సురేష్, ఎఈ ప్రవీణ్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## సంగమేశ్వరంలో తగ్గుతున్న కృష్ణాజలాలు



**కొత్తపల్లి, ఆగష్టు24,ప్రభాతవార్త ;**
సప్తనదుల సంగమేశ్వరంలో కృష్ణాజలాలు తగ్గుముఖం పట్టడంతో గురువారం సంగమేశ్వరం గర్భాలయశిఖరం బయటపడింది.ఈ నేల 10వ తేదిన శ్రీశైల జలాశయ నీటిమట్టం 865.10అడుగులకు చేరడంతో సంగమేశ్వరం గర్భాలయం పూర్తిగా జలాధివాసమయ్యింది.అప్పటి నుంచి క్రమంగా శ్రీశైల జలాశయ నీటిమట్టం తగ్గుతూ గురువారం సాయంత్రానికి 856.80 అడుగులకు చేరింది. కృష్ణా జలాలు ఇంకా 16.8 అడుగుల మేర తగ్గితే సంగమేశ్వర గర్భాలయం పూర్తి స్థాయిలో బయటపడుతుందని ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.

# కాల్..నాగులు..!

**(తరువాయి)** ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి కొందరు ఆధిక వడ్డీలు కట్టలేక ఊరి వదిలి వెళ్లి పోతున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రైవేట్ వ్యక్తులు అసలు వడ్డీ వ్యాపారం చేసేందుకు విలులేదు. ఒక వేళ వడ్డీ వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందాలి. ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ..ప్రభుత్వ ప్రకారం వడ్డీ వ్యాపారం చేసుకొవచ్చు. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో ఏ ఒక్క వడ్డీ వ్యాపారికి లైసెన్స్ లు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. ఆధిక వడ్డీ వసూలు చేస్తూ ప్రభుత్వానికి ఏలాంటి పన్ను చెల్లించకుండా ప్రజలను మాత్రం జలగల్లా వడ్డీ రూపంలో పీల్చుకుతింటున్నారని భాదితులు ఆరోపిస్తున్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకొవాలంటే నిబంధనలు కఠినతరంగా ఉండటంతో గత్యంతరం లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి వారి అధిక వడ్డీ వలలో చిక్కి రోడ్డు పాలవుతునా న్నమని భాదితులు వాపోతున్నారు. ఒక వేళ పోలిసులను ఆశ్రయించి ఆధిక వడ్డీ వ్యాపారుల బాగోతం పై ఫిర్యాదు చేస్తే..ఎక్కడ మాపై దాడి చేయిస్తారో నన్న భయంతో చిరు వ్యాపారులు పోలీసులను ఆశ్రయించేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం.

**– అనుమతి లేకుండానే..!**

ఎమ్మిగనూరులో ఏలాంటి అనుమతి లేకుండానే వ్యాపారులు విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రధానంగా ఫైనాన్స్, తాకట్టు వ్యాపారాలు చేయాలన్నా నిబంధనలు ప్రకారం అనుమతి తీసుకోవాల్సి ఉంది. రెవిన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖ దా వ్రారా లైసెన్స్ లు కలిగి ఉండాలి. లైసెన్స్ లు పొందిన వారు మాత్రమే నియమ నిబంధనలకు లోబడి వ్యాపారులు కొనసాగించాలి. కానీ ఎమ్మిగనూరులో చాలా మంది ఏలాంటి లైసెన్స్ లేకుండా ఆధిక వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు సమాచారం. అధిక వడ్డీ వ్యాపారంలో దాదాపు 50శాతం పైగా ప్రభుత్వ ఉద్యోగులు కూడ ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఎమ్మిగనూరులో ఎలాంటి అనుమతులు లేకుండా ఆధిక వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులపై రక్షణ శాఖాధికారులు ప్రత్యేక నిఘా ఉంచి వారి దోపిడికి కళ్లెం వేయాలని బాదితులు కోరుతున్నారు.

**మా దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. మధుసూదన్ రావు టౌన్ సిఐ**

ఎమ్మిగనూరు పట్టణంలో వివిధ అనుమతుల లేకుండా ఇష్టారాజ్యంగా అధిక వడ్డీ వ్యాపారం చేసి వ్యాపారస్థులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు భాదితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రైవేట్ వ్యక్తులు అసలు వడ్డీ వ్యాపారం చేసేందుకు విలులేదు. ఒక వేళ వడ్డీ వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందాలి. ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ..ప్రభుత్వ ప్రకారం వడ్డీ వ్యాపారం చేసుకొవచ్చు. ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీ వ్యాపారం చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవు.

# జిల్లా కలెక్టరు గారు.. గన్ లైసెన్స్ ఇచ్చింది విలేఖరులపై గురిపెట్టడానికా?

**(తరువాయి)** రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, నిట్టూరి సుధాకర్‌రావు,రమణారెడ్డి, సిపిఐ నాయకులు రంగనాయుడు, ప్రసాద్, టిడిపి నాయకుడు వైయస్ఆర్‌నగర్ ఇంచార్జీ తాటికొండ బుగ్గరాముడు, టిడిపిరాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది రామచంద్రరావులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈసందర ్భంగా ఏపీజేడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో విలేఖరులపై దాడి జరిగితే ఇంతవరకు నోరు ఎత్తి మాట్లడకపోవడం దేనికి నిదర్శనమంటూ పేర్కొన్నారు. ప్రభాతవార్త విలేఖరి మధు అటవీభూముల అక్రమణ అనే అంశంపై వార్త రాస్తే మీ పేరు పెట్టకపోయినా మీరు స్పందించి దాడి చేశారంటే దాని అర్థం అటవీభూములు మీరు అ క్రమించుకున్నట్లేగా అని ప్రశ్నించారు?. కలెక్టరు గారు మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వీరారెడ్డి అనే వ్యక్తికి గన్‌లైసెన్స్ ఇచ్చింది విలేఖరులపై గురిపెట్టడానికా? అటవీభూముల్లో రోడ్డు వేయాలంటే కూడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వరని అటువంటిది అటవీ భూములు అక్రమంగా స్వాధీనం చేసుకోన్న వాటిపై రీసర్వే జరిపి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా వందల ఎకరాల భూములు వీరారెడ్డి ఎలా స్వాధీనం చేసుకుంటారంటూ దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మహానంది మండలంలో ఎర్రమట్టి మాఫీయా జరుగుతుందని దీనిపై కూడ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశార. మద్దతు తెలిపిన నాయకులు, సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఏదైనా వార్త ప్రచురితమైతే దానికి ఖండన ఇవ్వాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో జరుగుతున్న దాడులకు నిరసనగా ఈరిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. విలేఖరులపై కట్టిన కేసులు వెంటనే రద్దుచేయాలని, కౌంటర్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి సంఘం తరుపున పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి విలేఖరులపై కౌంటర్ కేసులు కట్టడం అధికార దాహానికి ప్రతీకగా నిలుస్తుందన్న భావన వెలువడుతుందని ప్రజాసంఘాలు, కమ్యూనిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి. కౌంటర్ కేసులు ఎత్తివేయాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. దీక్ష శిబిరాన్ని డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో సందర్శించి చర్చకు రావాలని పేర్కొన్నారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలిసిన నాయకులు కౌంటర్ కేసులు ఎత్తివేసేంతవరకు దీక్ష విరమించబోమని తెలిపారు.

## రెండు నెలలుగా తాగునీటి సమస్యకు కారకులు ఎవరు..?

**(తరువాయి)** కమీషనర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ మెప్మా బజార్ ప్రారంభానికి చివరి క్షణంలో సమాచారం అందిందని,నిధులు స్వాహా చేసిన గ్రూపు నుంచి రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. మెప్మా అధికారి సెమినాను పిడికు సరెండర్ చేయాలని వైస్ చైర్మన్ నరసింహులు డిమాండ్ చేశారు. రాంజల నీటిని తాగునీటి కోసం వినియోగంలోకి తీసుకురావాలని,దుబ్బ గణపతి ప్రాంతంలో మురుగునీటి సమస్య ఉందని,1వ వార్డులో అనేక ప్రాంతాల్లో రోడ్ల గ్రహించిన సమస్య ఉందని కౌన్సిలర్ పార్వతి ఆరోపించారు. రాంజల నీటిని తాగునీటి కోసం వినియోగించరాదని కర్నూలు మెడికల్ కాలేజీ రిపోర్టు ఇచ్చిందని గత నెలలో కూడా అదే రిపోర్టు వచ్చిందని అందువల్ల నీటిని ఖాళీ చేస్తున్నామని త్వరలో ఎల్ఎల్‌సి నీటిని చెరువుకు నింపు అందిస్తామని నాగభూషణం తెలిపారు. కౌడల్‌పేట ప్రాంతంలో డ్రైనేజీలు నిర్మించాలని కౌన్సిలర్ కోరారు. ఇందిరానగర్ ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారని అయితే ఇంతవరకు పనులు మాత్రం చేపట్టలేదని ఇప్పటికైనా పనులు చేపట్టాలని కౌన్సిలర్ చలపతి కోరారు

## కిక్కిరిసిన ఉరుకుంద పుణ్యక్షేత్రం

**– రెండో శ్రావణమాస గురువారంనాడు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**



**కౌతాళం, ఆగస్టు24, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్నస్వామి పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. రెండో శ్రావణమాస గురువారంనాడు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి స్వామివారికి బెల్లం నైవేద్యం సమర్పణం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు, ఈఓ వాణణ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆర్థిక మంత్రి బుగ్గనను కలిసిన తహసీల్దార్

**కొలిమిగుండ్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని కొలిమిగుండ్ల తహసీల్దార్ ధోని ఆ ల్రైడ్ గురువారం విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని సన్మానించి పూలగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొర్విమానుపల్లె సర్పంచ్ బోయ రామాంజనేయులు,వైసీపీ నేత బోయ జగన్,వీఆర్వో స్వామిలు పాల్గొన్నారు.

## నవరత్నాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– జిల్లాలో 7,216 మంది లబ్ధిదారులకు రూ.8.30 కోట్లు జమ : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, ఆగస్టు 24, ప్రభాతవార్తః** నవరత్నాల ద్వారా వివిధ సంక్షేమ పథకాల గురించి డిసెంబరు 2022 నుంచి జూలై 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధిపొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ.8.30 కోట్లు జమ చేసినట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి కాన ఫ్రరెన్స్ హాల్‌లో తాడేపల్లి క్యాంపుకార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధిపొందని వారికి నగదు మంజూరు చేకూరుస్తు బటన్‌నొక్కి రాష్ట్రవ్యాప్తంగా 2,62,169 మంది లబ్ ్దిదారులకు వారి ఖాతాలో రూ.216.34 కోట్లు జమచేశారు. కార్యక్రమాన్నిజిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, మార్ క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు గిరిబోయిన చంద్రశేఖర్, హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, జడ్పీ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి చింతా మణిలు వీక్షించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో అసరా పథకం,జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మఒడి చేదోడు, బిసి నేస్తం, నేతన్న నేస్తం, రైతు భరోసా కింద నగదు పంపిణి చేశారు.

# ఓటర్ల పరిశీలనలో తప్పులు జరగకూడదు

**: ఖచ్చితంగా ఇంటింటికీ వెళ్ళాలి**

**: టెలికాన్ఫరెన్స్‌లో ఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, ఆగస్ట్ 24, ప్రభాతవార్త :** బూత్ లెవెల్ అధికారులు కచ్చితంగా ఇంటింటికీ వెళ్ళాలని, ఓటర్ల పరిశీలనలో ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలికాన్ఫరెన్స్‌లో ఈఆర్వోలను ఆదేశించారు. గురువారం ఉదయం ఈఆర్వోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులతో ఎన్నికలు, జగనన్న కి చెబుదాం తదితర అంశాలపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వేకి వెళ్లకుండా, వారి వద్ద ఉన్న హౌస్ హోల్డ్ మ్యాపింగ్ డేటా ప్రకారమే చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అలా జరగకుండా చూసుకోవాలని ఈఆర్వోలను ఆదేశించారు. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో ఇలాంటివి జరుగుతున్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారన్నారు.. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్లు, ఈ ఆర్వో లు ఈ అంశంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలలో ఎటువంటి అభద్రత భావం కలగకూడదని, బూత్ లెవెల్ అధికారులు ఖచ్చితంగా ఇంటింటికి వెళ్లి, లొకేషన్ క్యాప్చర్ చేసుకొని, ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. మార్పులు, చేర్పులు ఏమి జరిగినా ప్రజలకు తెలిసే జరుగుతాయనే నమ్మకాన్ని ప్రజలలో కలిగించే బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే జరుగుతుందనే అంశాన్ని కూడా పబ్లిసిటీ చేయించాలని ,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా అనామిలీస్, క్లెమ్స్, అబ్జెక్షన్స్ కు సంబంధించిన వివరాలను మినిట్స్ రూపంలో రూపొందించి నిర్దేశించిన ఫార్మాట్ లో సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు కచ్చితంగా ఇవ్వాలన్నారు... ఎన్నికల విధులను మొక్కుబడిగా కాకుండా సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆ మేరకు ఆర్ ఓ లు, బిఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీ ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడివో లను ఆదేశించారు.. ప్రాధాన్యతా భవనాల పురోగతిపై పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ల తో సమీక్షిస్తూ, రోజు వారీ నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేయకూడదని, కచ్చితంగా ప్రోగ్రెస్ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.. టెలికాన్ఫరెన్స్ పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యద్వారా ఇంటర్ చదివేందుకు అవకాశం

**బండిఆత్మకూరు, ఆగష్టు 24, ప్రభాతవార్తః** దూర విద్య ద్వారా విద్యార్థులు ఇంటర్ పూర్తిచేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని బండిఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవతరగతి పాస్ అయి ఆర్థిక ఇబ్బందులు అనివార్య కారణాల వల్ల ఇంటిదగ్గర ఉన్న విద్యార్థులకు దూర విద్య ద్వారా ఇంటర్ పూర్తిచేసేందుకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని మధ్యలో చదువు నిలిపివేసిన విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో చేరేందుకు ఈనెల 30 వరకు అడ్మిషన్లలో చేరవచ ్చని తెలిపారు. పూర్తి వివరాల కొరకు 30వ తేదిలోపు బండిఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

## మండల అభివృద్ధికి కృషిచేస్తా - జడ్పీ చైర్మన్

**అవుకు, ఆగష్టు 24, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సమస్యలను మండల సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్‌రెడ్డి, ఏఓ జ్యోతి, పశువైద్యాధికారిణి పద్మావతీ పలువురు అధికారులు, సర్పంచులు, ప్రజలు పాల్గొనా న్నరు.

## ఆర్‌బీకేల సేవలను రైతులను సద్వినియోగం చేసుకోండి

**బనగానపల్లె, ఆగస్టు24,ప్రభాతవార్త:** ఆర్‌బీకే కేంద్రాలు అందిస్తున్న సేవలను రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు సూచించారు.గురువారం మండల పరిధిలోని పసుపల,చిన్నరాజుపాలెం,కైప గ్రామాలల్లో నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి(డిఏవో) మోహన్‌రావు పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంటల ఈక్రాఫ్ నమోదు కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్‌బీకేల్లో రైతులకు అవసమరైన ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉంచాలని వ్యవసాయాధికారి సుబ్బారెడ్డిని ఆదేశించారు.రైతులు రైతుభరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం వ్యవసాయాధికారి అయూబ్ బాషా,కైప,పసుపల గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి మరియు వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి,ఏఈవో ఓబులేసు,రైతుభరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

**చాగలమర్రి,ఆగస్టు24,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో అనురాధ కోరారు.గురువారం మండలంలోని ముత్యాలపాడుతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీచేసి పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిర్ణీత సమయాల్లో పాఠశాలకు చేరుకోవాలన్నారు.మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.అలాగే విద్యార్థుల వర్క్‌బుక్‌లను వారిలోని నైపుణ్యాలను పరిశీలించారు.పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కూడా ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం హుసేన్‌పీరా,సీఆర్పీ అమీర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు వసూళ్లు

**బనగానపల్లె, ఆగస్టు24,ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన మణికంఠ నాయుడుకి ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు వసూళ్లు చేసి మోసం చేశారని బాధితుడు తెలిపినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన ఎం.రాముడు అతని కుమారుడు మణికంఠ నాయుడులు 20/11/2021తేదిన సికింద్రబాద్‌లో టీసీ ఎగ్జామ్ రాసి బయటకురాగా అక్కడ ఉపేంద్ర,గౌతమ్ అనే ఇద్దరు వ్యక్తులు పరిచయం చేసుకుని రూ.10లక్షలు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అడ్వాన్స్‌గా రూ.5,41,486లు తీసుకుని నీకు ఉద్యోగం వచ్చిందని చెప్పి ఉత్తర్వు కాపీ ఇచ్చి మరో రూ.2.55లక్షలను ఫోన్ పే ద్వారా వేయించుకున్నారన్నారు.కాని ఎటువంటి ఉద్యోగం రాలేదని దీని పై వారిని అడిగిన స్పందించకపోవడం, అదే గ్రామానికి చెందిన మరి కొంత మందితో డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారని అందరి దగ్గర మొత్తం కలిపి రూ.14,81,486లు వసూళ్లు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశారని రాముడు ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌కు చెందిన ఉపేంద్ర మరియు గౌతమ్‌ల పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## మహిళ పై దాడి కేసు నమోదు

**బేతంచెర్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లె తండాకు చెందిన లక్ష్మిబాయి అనే మహిళ పై అదే తండాకు చెందిన ధర్మనాయక్ దాడి చేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య గురువారం తెలిపారు.ధర్మనాయక్ పాతకక్షలు, మనస్పర్థలతో లక్ష్మిబాయి పై దాడిచేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## కురువలు ఐక్యత చాటాలి

**– డిప్యూటీ మాజీ మేయర్ బళ్లారి శశికళ కృష్ణమోహన్**

**హొళగుంద,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మాదాసి-మాదారి కురువలు ఐక్యత చాటితే రాజకీయంగా ఆర్థికంగా ఎదగగలమని డిప్యూటీ మాజీ మేయర్ బళ్లారి శశికళ కృష్ణమోహన్ అన్నారు. గురువారం స్థానిక సిద్దేశ్వర రైస్‌మిల్ నందు మాదాసి-మాదారి కురువల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువలు ఐకమత్యంతో మన బలాన్ని ప్రదర్శించుకోవాలంటే ఆలూరులో నిర్వహించబోయే కురువ మహాగర్జనలను,పాలక జిల్లా స్థాయిలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. గత 75ఏళ్లుగా ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే రేసులో ఉండకపోవడానికి మన నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అన్ని సామాజిక వర్గ కులాలు ఎమ్మెల్యే పదవులను అనుభవించారని రాబోయే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయినా సరే కురువలను గుర్తించాలంటే మన బలాన్ని ఐక్యతను నిరూపించుకోవాలన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కురువ కులస్తుల ఓట్లు 50వేల దాకా ఉన్నాయని మనం ఒక్కొక్కరు ఇతర సామాజిక వర్గం నుండి ఒక్కొక్క ఓటును సంపాదిస్తే మనం ఎమ్మెల్యేగా గెలుపొందుతామని సూచించారు. కావున అందరు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం గౌరవ అధ్యక్షులు కాలికప్రసాద్,నాయకులు గాదిలింగప్ప,శేషప్ప,దర్గన్న,రామ్మోహన్,పెద్దహ్యాట మల్లయ్య,బీరప్ప,చంద్ర, మంజునాథ్, నాయకులు, కార్యకర్తలు,కురువ కులస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభ

**ఆస్పరి,ఆగస్టు 24,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ సోషల్ ఆడిట్ గ్రామసభను గురువారం సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సోషల్ ఆడిట్ నేపథ్యంలో ముందుగా గ్రామాల్లో ఉపాధి పనిచేస్తున్న ప్రతిఒక్కరి వద్దకెళ్లి సమస్యలు తెలుసుకుని గ్రామ సభలో చర్చించారు. మేజర్ గ్రామ పంచాయతీలో 59పనులు చేయగా రూ.63లక్షలకుపైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. మస్టర్లలో కూలీల సంతకాలు కూడా చేయలేదని అయితే క్షేత్రస్థాయిలో కూలీల ఇంటికి వెళ్లి మాట్లాడినప్పుడు వాళ్ల పనులు చేసినట్లు డబ్బులు కూడా తీసుకున్నట్లు తెలియజేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఐదెకరాల లోపు ఉన్న రైతులు ఫారంఫండ్ బౌండరీ టిక్స్ వేసుకోవచ్చని,బోరుబావులు కింద ఉన్న రైతులకు సబ్సీడీ కింద పండ్ల మొక్కలను ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద రైతులు సౌకర్యార్థం సాంబాయి వోనికి రస్తా ఏర్పాటు చేయాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అలాగే మండల పరిధిలోని హాలిగేర,చిగలి గ్రామాల్లో సర్పంచ్ లింగమ్మ, జయమ్మల ఆధ్వర్యంలో ఈ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,వైస్ ఎంపిపి లింగమ్మ తనయుడు ప్రకాష్, ఎంపిటిసి తిమ్మప్ప,సిఈఓ అశోక్ నాయుడు,మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ రామాంజనేయులు, ఎస్ఆర్‌పి మల్లికార్జున,డిఆర్‌పి భగవాన్,ఉపాధి హామీ ఈసి నాగమునికుమార్,టిఏ నాగన్న,ప్రభాకర్, గ్రామపెద్దలు మహానంది,సిద్దప్ప,మనోహర్,లోకనాథ్,తిప్పన్న,చిన్న మహానంది,లక్ష్మన్న,రంగ నాయకులు,ఈరన్న పాల్గొన్నారు.

## డిఎస్పీ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్

**పత్తికొండ,ఆగస్టు 24,ప్రభాతవార్త :** పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పత్తికొండ అర్బన్ సిఐ,ఎస్ఐ,రూరల్ ఎస్ఐ, దేవనకొండ,జొన్నగిరి,మద్దికెర,తుగ్గలి వారి పోలీస్ సిబ్బందితో గురువారం ఉదయం 5.30గంటల నుంచి 7.30గంటల వరకు జెఎం తాండ,పత్తికొండ మండలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో గ్రామంలో సుమారు 100లీటర్ల సారాయి స్వాధీనం,2వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడం జరిగింది. అలాగే రికార్డులు సరిగా లేని 16వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సారాయి ఉన్నటువంటి వ్యక్తుల మీద కేసులు నమోదు చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

## దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– మాదాసి-మాదారి కురువ సంఘం పరిరక్షణ సమితి మాజీ గౌరవ అధ్యక్షులు మోహన్‌ప్రసాద్**

**ఆలూరు,ఆగస్టు 24,ప్రభాతవార్త :** కురువల ఆరాధ్యదైవమైన శ్రీ భక్త కనకదాసును చిత్రపటాన్ని ఆలూరు పట్టణంలో ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మాదాసి-మాదారి కురువ సంఘం పరిరక్షణ సమితి మాజీ గౌరవ అధ్యక్షులు మోహన్‌ప్రసాద్ సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ డాక్టర్ నాయక్‌లను కోరారు. గురువారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో సిఐ,ఎస్ఐలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లార్తి రోడ్డు నందు ఏఎస్ బ్రిక్స్ దగ్గర శ్రీ భక్తకనకదాసు చిత్రపటాన్ని గీసి ఉన్న బండను కొందరు అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పగలగొట్టారన్నారు. పగలకొట్టిన వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ సంఘం నాయకులు ఎస్‌కె గిరి,తిప్పేష్,నెరణికి మరిమల్ల,మంజునాథ్‌గౌడ్,మఠం మహేష్,రాజు,చంద్ర,లింగమూర్తి,ఉల్తెప్ప తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలనీ ఎంఎల్‌ఏకు వినతి

**పగిద్యాల, ఆగస్టు 24,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో అంగన్‌వాడీలకు తెలంగాణణ కన్నా అదనంగా వేతనాలుపెంచాలనీ కోరుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.భాస్కరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి బాబు అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంఎల్ఏ తొగురు అర్థర్‌కు వినతిపత్రం గురువారం ఇచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎంఎల్ఏ తొగురుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరంవారు మాట్లాడుతూ ఐసిడిసి పరిరక్షణ కోసం అంగన్‌వాడీ లకు ఉద్యోగభద్రత,కనీసవేతనం పెన్షన్ పిఎఫ్, ఇఎస్ఐ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుచేయాలనీ కోరారు. తెలంగాణ కన్నా వేతనాలు పెంచుతామనీ సిఎం హామీ ఇచ్చారనీ తెలంగాణలో 2021జూలై నెల నుండివర్కర్లకు రూ. 13650లు హెల్పర్, మినీ వర్కర్స్‌కు రూ. 7800లు ఇస్తున్నారన్నారు. మన రాష్ట ్రంలో అంగన్‌వాడీ లకు వేతనాలు పెంచలేదన్నారు.వినతిపత్రంలో పొందపరిచిన డిమాండ్స్ అమలుచేయాలనీ ఎంఎల్‌ఏను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.సునీత, పి.లక్ష్మిదేవి, ఎం.ప్రభావతి, బి.శ్రీలక్ష్మి, అమినాబీ, మల్లేశ్వరమ్మ, పి.హైమావతి, వి.భూషమ్మ పాల్గొన్నారు.

## విఓఏల సమస్యలు పరిష్కరించాలి

**దేవనకొండ,ఆగస్టు 24,ప్రభాతవార్త :** విఓఏల సమస్యలు పరిష్కరించాలని విఓఏల మండల అధ్యక్షులు పరమేష్, కార్యదర్శి కృష్ణవేణి,ఉపాధ్యక్షులు మునిస్వామి,ఉప కార్యదర్శి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం విఓఏలు ఏపిఎం రమేష్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు.వారు మాట్లాడుతూ ఏపి వైఎస్సార్ క్రాంతిపథకంలో పనిచేస్తున్న విఓఏల సమస్యలను పరిష్కరించాలన్నారు. విఓఏలకు ఉద్యోగ భద్రత,నేరుగా విఓఏల ఖాతాలకు వేతనాలు వేయాలి,కనీస వేతనం రూ.26వేలు చెల్లిచాలని,రూ.10 వేలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి,మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ పూర్తిగా రద్దు చేయాలన్నారు.

## అంతరాయం లేకుండా వ్యవసాయానికి విద్యుత్తు అందించేందుకు కృషి

**కొత్తపల్లి,ఆగష్టు24,ప్రభాతవార్త ;** అంతరాయం లేకుండ వ్యవసాయానికి విద్యుత్తు అందించేందుకు కృషి చేస్తామని విద్యుత్తు శాఖ ఏడి వసంతయ్య ,ఏఈ అబ్దుల్‌ఆవీద్ అన్నారు. మంగళవారం ప్రభాతవార్త లో ప్రచురితమైన విద్యుత్తు కోతలపై రైతుల ఆందోళన అనే వార్తకు స ్పందించి వారు గురువారం ఎదురుపాడు గ్రామంలో విదు య్యత్తు సరఫరా నియంత్రికలను పరిశీలించారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతులు ఒకేసారి మోటర్లు ఉపయోగిస్తుండటంతో లోడ్ పెరిగి అంతరాయం ఏర్పడుతుందన్నారు.దాంతో గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేసేందుకు ఏ,బీ ఫీడర్లుగా చేసి సమయానుసారంగా విద్యుత్తు సరఫరా అందిస్తామన్నారు. శివపురం ఫీడర్ ను ఏ ఫీడర్ గా గుర్తించి తెల్లవారుజామున 3 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు మరల రాత్రి 9 నుంచి 10 వరకు విద్యుత్తు సరఫరా అందిస్తామన్నారు. ఎదురుపాడు ఫీడర్ ను బీ ఫీడర్ గా గుర్తించి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మరల రాత్రి 10నుంచి 12 వరకు విద్యుత్తు సరఫరా అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ నాగేశ్వరెడ్డి, జూనియర్ లైన్‌మెన్ స్వామిదయనందరెడ్డి, సిబ్బంది సర్వేశ్వరయ్య,గ్రామరైతులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి.. విద్యార్థి సంఘాలు డిమాండ్

**ఎమ్మిగనూరు క్రైం,ఆగష్టు 24 ప్రభాతవార్తః**

నిబంధనల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు స్థానిక నారాయణ పాఠశాల నందు ధర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా విద్యార్థి సంఘాల నాయకులు ఉదయ్, నరసన్న, శేఖర్, కృష్ణలు మాట్లాడుతూ ఫీజులు, నిబంధనల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు కట్టని విద్యార్థులను పాఠశాల బయట కూర్చోబెట్టి అవమానించడం చట్ట రీత్యా నేరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను మానసిక వేదనకు గురి చేస్తూ మొత్తం ఫీజులు ఒకేసారి కట్టాలంటూ వేధిస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఖాజా, సురేష్, అజిత్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు,గౌరు దంపతులు

**బేతంచెర్ల,ఆగష్టు24,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌కు చెందిన టీడీపీ నాయకురాలు బండారు విజయలక్ష్మిని టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్,మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే గౌరు చరితలు గురువారం ఆమె స్వగృహం నందు పరామర్శించారు.ఎన్నో ఏళ్లుగా టీడీపీకి సేవలు అందిస్తున్న బండారు విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో సమాచారం అందుకున్న వీరు ఆమెను పరామర్శించడం జరిగింది.మర్యాదపూర్వకంగా బండారు విజయలక్ష్మి వారి దుశ్శాలువలతో సత్కరించారు.వారితోపాటు స్థానిక టీడీపీ నాయకులు ఉన్నారు.

# సౌభాగ్య వర ప్రదాయిని.. వరలక్ష్మి..

**(తరువాయి)** వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని మహిళలు పూజిస్తారు.. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించు కోవడం సంప్రదాయంగా వస్తోంది.. ఈవ్రతాన్ని ముఖ్యంగా వివాహిత స్త్రీలు ఆచరిస్తారు.. సకల ఐశ్వర్యాలు లక్ష్మీదేవి అనుగ్రహంతో సిద్ధిస్తాయి కాబట్టి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం గృహిణులు ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు.. ఈ పండుగ కోసం మహిళలు ఏడాది పాటు ఎదు రుచూ స్తారు.. వారం రోజుల ముందు నుంచే మహిళలు ఈ వేడుక నిర్వహిం చేందుకు ఏర్పాట్లు ప్రారంభించడం విశేషం..

**పురాణాల ప్రకారం ఓ పురాణ కథ:**

వరలక్ష్మి వ్రతానికి సంబందించి భారత దేశంలో ఓ పురాణ గాధను చెప్పుకుంటారు.. పరమ శివుడు పార్వతీ దేవికి చెప్పినట్లు శాస్త్రాలు తెలుపుతున్నాయి.. ఇందులోనేది ఈ ఇతిహాసం.. మగధ దేశంలోని కుండి మండపం అనే పట్టణంలో ఛారుమతి అనే బ్రాహ్మణ స్త్రీ ఉండేది.. ఆమె గుణవతి.. ప్రతిరోజూ భర్తతో పాటు అత్తమామలకు సకల సేవలు చేస్తుండేది.. ఒకరోజు ఛారుమతి కలలో వరలక్ష్మి దేవత ప్రత్యక్షమై.. శ్రావణ శుక్ల పౌర్ణమిలో వచ్చే రెండో శుక్రవారం నన్ను పూజిస్తే కోరిన వరాలు కానుకలు ఇస్తానని అదృశ్యమైంది.. నిద్రలేచిన తరువాత తన కల గురించి తన భర్త, అత్తమామలకు ఛారుమతి చెప్పింది.. గ్రామస్తులకు కూడా తెలియడంతో శ్రావణ శుక్రవారం రోజున గ్రామంలోని స్త్రీలు తలంటు స్నానాలు చేసి, నూతన వస్త్రాలు ధరించి ఛారుమతి ఇంటికి చేరుకుని వరలక్ష్మి దేవికి పూజలు చేస్తారు.. దీంతో చారుమతి గృహంతో పాటు పూజల్లో పాల్గొన్న స్త్రీల ఇళ్ల కూడా ధన, కనక, వస్తువులతో నిండిపోయాయనే కథ ప్రచారంలో ఉంది..

**శుక్రవారం వరలక్ష్మికి ప్రీతికరం:**

లక్ష్మీదేవిని గురు, శుక్రవారాల్లో ప్రత్యేకంగా పూజిస్తారు.. ఈరోజుల్లో దేవిని ప్రసన్నం చేసుకుని ఆమె ఆశీస్సులు పొందేందుకు వ్రతాలు చేస్తారు.. అంతేకాక లక్ష్మీదేవికి ప్రీతికరమైన స్తోత్రాలు, స్తుతులు పఠిస్తారు.. అయితే లక్ష్మి ఆరాధనకు శుక్రవారం మంచిదని భావించడానికి ఓ కారణం ఉంది.. రాక్షసుల గురువు శుక్రాచార్యుడు.. ఈ శుక్రాచార్యుడి పేరుపై శుక్రవారం ఏర్పడిందని పురాణాలు చెబుతున్నాయి.. శుక్రచార్యుడి తండ్రి భృగు మహర్షి.. ఈ భృగు మహర్షి బ్రహ్మ దేవుడి సంతానంలో ఒకరు. ఇతను లక్ష్మీదేవికి తండ్రి కూడా.. అందుకే లక్ష్మి దేవికి భార్గవి అని పేరు కూడ వచ్చింది.. ఈ విధంగా లక్ష్మీదేవికి శుక్రాచార్యుడు సోదరుడు.. అందుకే శుక్రవారమంటే లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైనదని భావిస్తారు.. విష్ణు ఆరాధనలోనూ లక్ష్మిపూజకు ప్రాధాన్యం ఉంది.. లక్ష్మిదేవి అనుగ్రహంతో కాని విష్ణుమూర్తిని దరిచేరలేము..సదాచారం, సత్‌ప్రవర్తన లక్ష్మీదేవికి ఆహ్వానాలు.. ఇవి ఉంటే లక్ష్మీదేవి, విష్ణుమూర్తి అనుగ్రహాలను పొందవచ్చని వేదపండితులు తెలుపుతున్నారు..

**వ్రతం ఆచరించే విధానం:**

ఏటా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు.. ఆ రోజున అవకాశం లేని వారు అదే మాసంలో పౌర్ణమి తర్వాత కూడా వచ్చే శుక్రవారం రోజుల్లో ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.. అదే విధంగా శ్రావణ మాసంలో వ్రతం ఆచరించేందుకు వీలుకాని వారు దసరా నవరాత్రుల్లో నిర్వహించుకుంటారు. భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తే అమ్మవారు సకల సౌభాగ్యాలను కలుగజేస్తుందని మహిళల నమ్మకం.. కాగా వ్రతం నిర్వహించేందుకు ముందు రోజునే మహిళలు తమ ఇళ్లను శుభ్రం చేసి వాకిళ్లకు శుభప్రదంగా మామిడి తోరణాలు కట్టి, పసుపు, కుంకుమలతో సుందరంగా అలంకరిస్తారు..పూజా మందిరం వద్ద ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి మండపంపై బియ్యం పిండితో ముగ్గు వేసి కలశాన్ని ఏర్పాటు చేస్తారు.. అమ్మవారి విగ్రహం, లేదా ప్రతిమ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంక రిస్తారు.. పూజా సామాగ్రిలో భాగంగా పసుపుతో గణపతి ప్రతిమ, అక్షింతలు తయారు చేస్తారు.. కలశంపై కొబ్బెరకాయ ఉంచి దానిపై వస్త్రాన్ని చుడుతారు.. అమ్మవారి రూపం వచ్చే విధంగా నగలను అలంకరిస్తారు.. పూజలో వినియోగించేందుకు అక్షింతలతో పాటు 9రకాలు పూలు, 9 రకాలు నైవేద్యాలు, 9 రకాల పత్రిని సమకూర్చుకుంటారు.."ఓం శ్రీ మహాలక్ష్మీ దేవ్యే నమ:" అనే మంత్రాన్ని 108 సార్లు భక్తి శ్రద్దలతో పఠిస్తారు.. అదే విధంగా మహాలక్ష్మి అష్టోత్తరం, సహస్ర నామాలతో పూజించి నైవేద్యాలు సమర్పిస్తారు.. పూజా కార్యక్రమానికి వచ్చిన ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, తాంబూలం, తోరణం, గాజులు, శక్తి మేరకు ముఖ్యులకు వస్త్రాలు పెట్టి వారి దీవెనలు పొందుతారు..

